# చాప్టర్-2 భారత సమాఖ్య విశిష్ట లక్షణాలు

1. ప్రభుత్వాన్ని సమాఖ్య, ఏక కేంద్రాలుగా దేని ఆధారంగా విభజిస్తారు?

**జ: కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన**

2. సమాఖ్య (Federation) అనే పదం Foedus అనే లాటిన్ పదం నుంచి ఆవిర్భవించింది. దీని అర్థం?

**జ: ఒప్పందం లేదా సంధి**

3. సమాఖ్య ప్రభుత్వ ప్రధాన లక్షణం?

**జ: కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ**

4. రాష్ట్రాలు ఇష్టానుసారం దేశం నుంచి విడిపోయే స్వేచ్ఛ ఉంటే ఆ ప్రభుత్వాన్ని ఏమంటారు?

**జ: సమ్మేళన ప్రభుత్వం**

5. భారత దేశంలో సమాఖ్య ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టిన చట్టం?

**జ: 1935 భారత ప్రభుత్వ చట్టం**

6. సమాఖ్య ప్రభుత్వానికి ఉదాహరణ?

**జ: అమెరికా, కెనడా, రష్యా, స్విట్జర్లాండ్, ఇండియా**

7. ఏక కేంద్ర ప్రభుత్వానికి ఉదాహరణ?

**జ: బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, నార్వే, స్వీడన్, డెన్మార్క్**

8. లిఖిత రాజ్యాంగం ఏ తరహా ప్రభుత్వానికి తప్పనిసరి? **జ: సమాఖ్య ప్రభుత్వం**

9. స్వయం ప్రతిపత్తి ఉన్న న్యాయశాఖ ఏ తరహా ప్రభుత్వానికి తప్పనిసరి?

**జ: సమాఖ్య ప్రభుత్వం**

10. ద్వంద్వ రాజ్యాంగాలు ఏ ప్రభుత్వ విధానంలో ఉండొచ్చు?

**జ: సమాఖ్య ప్రభుత్వం**

11. ద్విశాసన వ్యవస్థ ఏ తరహా ప్రభుత్వానికి తప్పనిసరి? **జ: సమాఖ్య ప్రభుత్వం**

12. సమాఖ్య వ్యవస్థలో అవశిష్ట అధికారాలు వేటికి ఇస్తారు? **జ: రాష్ట్రాలకు**

13. ద్రుఢ రాజ్యాంగం ఏ ప్రభుత్వ లక్షణం?

**జ: సమాఖ్య ప్రభుత్వం**

14. ప్రపంచంలో ఏర్పడిన మొదటి సమాఖ్య ప్రభుత్వం? **జ: అమెరికా**

15. భారత దేశం సమాఖ్య వ్యవస్థను ఏ దేశం నుంచి గ్రహించింది? **జ: కెనడా**

16. ఏక పౌరసత్వం ఏ ప్రభుత్వ లక్షణం?

**జ:ఏక కేంద్ర**

SAKSHI

17. సమాఖ్య విధానంలో ఎగువ సభ ఎవరికి ప్రాతినిధ్యం కల్పిస్తుంది? **జ: రాష్ట్రాలకు**
18. కొత్త రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల పేర్ల మార్చే విషయంలో పూర్తి అధికారం కేంద్రానికే ఉంది. ఇది ఏ తరహా ప్రభుత్వ లక్షణం? **జ: ఏక కేంద్ర**
19. కొత రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల పేర్ల మార్పు గురించి తెలిపే అధికరణం?

**జ: అధికరణం–3**

20. కొత్త రాష్ట్రాల ఏర్పాటు బిల్లును రాష్ట్రపతి అనుమతితో పార్లమెంట్‌లో ఎవరు ప్రవేశపెట్టాలి?

**జ: కేంద్ర హోం మంత్రి**

21. రాష్ట్రాల పునర్విభజన చట్టం ద్వారా ఎన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి?

**జ: 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు**

22. భారత ప్రభుత్వాన్ని కేంద్రీకృత సమాఖ్య గా పేర్కొన్నవారు? **జ: ఐవర్ జెన్నింగ్స్**
23. అఖిల భారత సర్వీసులను బట్టి మన ప్రభుత్వాన్ని ఏ తరహా ప్రభుత్వంగా పేర్కొనవచ్చు?

**జ: ఏక కేంద్ర ప్రభుత్వం**

24. అఖిల భారత సర్వీసుల పితామహుడిగా ఎవరిని పిలుస్తారు? **జ: సర్దార్ పటేల్**
25. ప్రస్తుత అఖిల భారత సర్వీసులు ఏవి?

**జ: IAS, IPS, IFS (ఇండియన్ ఫారిన్ సర్వీస్)**

26. అఖిల భారత సర్వీస్ ఉద్యోగుల శిక్షణ పూర్తైన తర్వాత వాళ్లకు పదవుల్లో నియమించేది ఎవరు?

**జ: రాష్ట్రపతి**

27. U.P.S.C.ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

**జ: 1926లో**

28. అఖిల భారత సర్వీసులను రద్దుచేయాలని సిఫారసు చేసిన కమిటి?

**జ: రాజమన్నార్ కమిటీ**

29. రాష్ట్ర సర్వీసు కమిషన్ గురించి తెలిపే అధికరణం? **జ: అధికరణం 31**
30. రాష్ట్ర సర్వీస్ కమిషన్ ఛైర్మన్, సభ్యులు అవినీతికి పాల్పడితే తొలగించేది ఎవరు?

**జ: రాష్ట్రపతి**

31. నూతన అఖిల భారత సర్వీసుల ఏర్పాటు గురించి తెలిపే అధికరణం?

**జ: అధికరణం–312**

32. ఎన్నికల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ: 1950లో**
33. ఎన్నికల సంఘాన్ని మొదట బహుళ సభ్యుల సంఘంగా ఎప్పుడు మార్చారు?

**జ: 1989**

34. ఎలక్షన్ కమిషనర్‌గా పనిచేసిన ఏకైక మహిళ? **జ: వి.ఎస్.రమాదేవి**
35. రాజకీయ పార్టీలను గుర్తించి, గుర్తులు కేటాయించేది?

జ: **కేంద్ర ఎన్నికల సంఘం**

36. ఎలక్షన్ కమిషనర్ పదవీ కాలం?

జ: **ఆరేళ్లు**

37. పార్లమెంట్, రాష్ట్ర శాసన సభ్యుల అనర్హతకు సంబంధించి సలహాలు ఇచ్చేవారు?

జ: **ఎన్నికల సంఘం**

38. ఆర్థిక సంఘం ఏర్పాటు గురించి తెలిపే అధికరణం? **జ: అధికరణం –280**

39. ఆర్థిక సంఘంలో చైర్మన్‌తో పాటు సభ్యుల సంఖ్య? **జ: నలుగురు**

40. ఆర్థిక సంఘం మొదటి చైర్మన్?

జ: **కె.సి. నియోగి**

41. ఆర్థిక సంఘం ప్రధాన విధి?

జ: **కేంద్రం, రాష్ట్రాలకు నిధుల పంపిణీ**

42. ఆరో ఆర్థిక సంఘం చైర్మన్?

జ: **కాసు బ్రహ్మానంద రెడ్డి**

43. 13వ ఆర్థిక సంఘం చైర్మన్?

జ: **విజయ్ కేల్కర్**

44. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ గురించి తెలిపే అధికరణం? **జ: అధికరణం148**

45. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నుంచి అకౌంటింగ్ ఎప్పుడు వేరు చేశారు?

జ: **1976లో**

46. రాష్ట్ర ఆడిటింగ్ నివేదికను CAG ఎవరికి సమర్పిస్తారు? **జ: గవర్నర్‌కి**

47. CAG తాత్వికుడు, మిత్రుడిగా ఎవరికి పని చేస్తాడు?

జ: **ప్రభుత్వ ఖాతాల సంఘానికి**

48. మొదటి CAG ఎవరు?

జ: **నరహరి రావు**

49. ప్రణాళిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది?

జ: **జాతీయ ప్రణాళికా సలహా బోర్డు–1946**

50. ప్రణాళికా సంఘాన్ని ఏ విధంగా ఏర్పాటు చేశారు? **జ: కేబినెట్ తీర్మానం ద్వారా**

51. ప్రణాళికా సంఘంలో పదవి రీత్యా సభ్యులు? **జ: కేంద్ర ఆర్థిక, ప్రణాళిక మంత్రులు**

52. ప్రణాళికా సంఘం మొదటి ఉపాధ్యక్షుడు ఎవరు? **జ: గుల్జారీ లాల్ నందా**

53. ప్రణాళికా సంఘం రూపొందించిన ప్రణాళికలను ఎవరు ధ్రువీకరించాలి?

జ: **జాతీయ అభివృద్ధి మండలి**

54. జాతీయ అభివృద్ధి మండలిని 1952 లో ఎలా ఏర్పాటు చేశారు?

**జ: కేబినెట్ తీర్మానం ద్వారా**

55. ప్రణాళికా సంఘాన్ని ఏక కేంద్ర వ్యవస్థగా వర్ణించినవారు? **జ: కె. సంతానం**

56. ఎనిమిదో షెడ్యూల్‌లో పేర్కొన్న భాషల్లో సివిల్ సర్వీసెస్ పరీక్ష రాసే అవకాశం కల్పించాలని సిఫారసు చేసిన కమిటీ?

**జ: కొఠారీ కమిషన్**

57. ప్రస్తుతం అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల పరిష్కారం కోసం ఎన్ని ట్రిబ్యునళ్లు పనిచేస్తున్నాయి?

**జ: 5. (కృష్ణ, గోదావరి, కావేరీ, నర్మద, రావి, బియాస్)**

58. అధికరణం–262 ప్రకారం ఇంటర్ స్టేట్ వాటర్ డిస్ట్రిబ్యూట్ ట్రిబ్యునల్స్ ఎవరు ఏర్పాటు చేస్తారు? **జ: పార్లమెంట్**

59. కేంద్ర- రాష్ట్రాల మధ్య, రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం కోసం అంతర్ రాష్ట్రమండలి ఏర్పాటు చేయాలని పేర్కొనే అధికరణం? **జ: అధికరణం–263**

60. అంతర్ రాష్ట్ర మండలిని ఏర్పాటు చేసిన ప్రభుత్వం?

**జ: వి.పి.సింగ్ ప్రభుత్వం 1990**

61. అంతర్ రాష్ట్ర మండలిలో సభ్యులు?

**జ: రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల పాలన అధికారులు, ఆరుగురు కేంద్ర కేబినెట్ మంత్రులు**

62. 1956లో పార్లమెంట్ చట్టం ద్వారా ప్రాంతీయ మండళ్లను ఏర్పాటు చేశారు. వీటిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది?

**జ: రాష్ట్రాల పునర్ విభజన చట్టం –1956**

63. ప్రాంతీయ మండళ్ల సమావేశాలకు అధ్యక్షత వహించేవారు?

**జ: కేంద్ర గృహమంత్రి**

64. ప్రాంతీయ మండళ్ల ప్రధాన విధి?

**జ: అంతర్ రాష్ట్ర వివాదాల పరిష్కారం**

65. భారత ప్రభుత్వం సాధారణ సమయంలో సమాఖ్యగా, అత్యవసర సమయంలో ఏకకేంద్ర ప్రభుత్వంగా పని చేస్తుందని పేర్కొన్నవారు? **జ: బి.ఆర్. అంబేద్కర్**